భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 13 : భూగర్భ జల వనరులను పెంచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ జలాల అభివృద్ధి, నిర్వహణ విధానాలపై ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. భూగర్భ జల వనరులను పెంచడానికి, వాన నీటిని సంరక్షించడానికి ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు, రీచార్జీ స్ట్రక్చర్స్ కట్టాలని తెలిపారు. జిల్లాలో కృష్ణ, మూసీ నదుల ప్రవాహాలతోపాటు ఎస్ఆర్ఎస్పీ, ఎన్ఎస్పీ ద్వారా సాగునీరు తాగునీరు లభ్యత ఉన్న గ్రౌండ్ వాటర్ చాలా మండలాల్లో తగ్గిపోతుందని చెప్పారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో భూ పొరలలో మార్పులు, బండల వల్ల నీరు భూమిలో ఇంకడం లేదని, అలాంటి చోట్ల ప్రత్యేక చొరవ చూపి నీరు ఇంకడానికి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వాల్టా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, సీనియర్ సైంటిస్టులు డాక్టర్ ఎస్ఎస్ విఠల్, రాజబాబు , డీఆర్‌డీఓ అప్పారావు, భూగర్భ జల అధికారి బాలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట టౌన్, మార్చి 13 : మానవ శరీరంలో ముఖ్యమైనది కిడ్నీ అని, ఇది రక్తాన్ని శుభ్రం చేసి ఊపిరితిత్తులకు అందిస్తుందని, దాని పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ వైద్యుడు సుబ్రహ్మణ్యం అన్నారు. కిడ్నీ డే సందర్భంగా వెల్‌షార్క్ ఫార్మాస్యూటికల్స్ ఆధ్వర్యంలో గురువారం ఎస్వీఆర్ ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 10శాతం మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. కిడ్నీ వ్యాధులను త్వరగా తెలుసుకొని చికిత్స చేయించుకుంటే నివారించుకొని ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. డాక్టర్ సి.దీపక్‌కుమార్, అనిల్‌కుమార్, దుర్గాభాయి, అభిషేక్, రాకేశ్, వెల్ షార్క్ ఏరియా మేనేజర్ రాజు, రిప్రజెంటేటివ్ బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎంఈఓ

ఉపాధ్యాయులతో కలిసి కృష్ణవేణిని సన్మానిస్తున్న ఎంఈఓ వెంకటరెడ్డి

మేళ్లచెర్వు, మార్చి 13 : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ఆసక్తిని పెంచుకోవాలని ఎంఈఓ వెంకటరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ స్టడీ సెంటర్‌లో టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన పసుపులేటి కృష్ణవేణి ఇటీవల స్పోర్ట్స్ కోటాలో రైల్వే శాఖలో ఉద్యోగం సాధించింది. మెడికల్ టెస్టులు పూర్తికాగా..త్వరలో నియామక పత్రం అందుకోనుంది. గురువారం ఆమెను ఎంఈఓ సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నారపరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బాధ్యతల స్వీకరణ

ఆత్మకూర్.ఎస్, మార్చి 13 : మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్తగా ఐదుగురు అధ్యాపకులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గునగంటి వెంకటేశ్వర్లు సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయుల్లో పంది అమల, తండు వెంకటేశ్వర్లు, పొట్టిపాక శ్రావణి, నిమ్మల లింగయ్య, గన్నేరుల సైదాచారి ఉన్నారు.

గంజాయి.. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

తిరుమలగిరి, మార్చి 13 : గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కన్నారెడ్డి కుంట తండా గ్రామ పంచాయతీలో కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పాల కుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కళా బృందం సభ్యులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సరి పంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

సూర్యాపేటలో మొల్లమాంబ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుమ్మర సంఘం నాయకులు

సూర్యాపేట టౌన్, మార్చి 13 : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడంతోపాటు మొల్లమాంబ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు యలగందుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మొల్లమాంబ 585వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక కుమ్మర సంఘం భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు రేణుబాబు, పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, నాయకులు సలిగంటి శ్రీనివాస్, మారపాక వెంకన్న, సలిగంటి వీరేందర్, నిమ్మనగోటి వెంకన్న, ఖమ్మంపాటి రాంబాబు, ఖమ్మంపాటి మురళి, సిలువేరు తాయమ్మ, చిలువేరు వెంకటమ్మ, దొమ్మాడి గంగమ్మ, ఖమ్మంపాటి యాదమ్మ, ఖమ్మంపాటి శ్రీను, వావిలాల ప్రభాకర్, ఖమ్మంపాటి రమేశ్, అలిజర్ల రమేశ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేశ్, సరికొప్పుల నాగేశ్వర్‌రావు, మహేశ్, ప్రేమ్‌కుమార్, సుధాకర్, మధు, మల్లయ్య, లీల, శ్రీను, అంజి, నాగార్జున శ్రీను, సందీప్, ప్రసాద్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతోపాటు, బేతవోలు గ్రామాల్లో గురువారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. సంఘం నాయకులు చిలువేరు ఆంజనేయులు, నర్సయ్య,అనిల్, లక్ష్మయ్య, పరశురాం, నరేశ్, శ్రీను, వెంకటేశ్, నరసయ్య పాల్గొన్నారు.

వడదెబ్బ సోకకుండా ముందస్తు చర్యలు తప్పనిసరి

గరిడేపల్లి : మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్

గరిడేపల్లి, మార్చి 13 : ప్రజలందరూ వడదెబ్బ సోకకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా తీసుకునేలా అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల వైద్యుడు వి.నరేశ్ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సరోజ, తాసీల్దార్ బి.కవిత, సీహెచ్ఓ నరసింహ, ఎంఎల్‌హెచ్‌పీ అశోక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

వేసవి జాగ్రత్తలపై టాస్క్‌ఫోర్స్ సమావేశం

నాగారం : వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం నాగారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, పోస్టాఫీసు, రేషన్ డీలర్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యాధికారి బొమ్మగాని హర్షవర్ధన్, ఎంపీడీఓ మారయ్య, సీహెచ్ఓ బిచ్చునాయక్, ఏఓ కృష్ణకాంత్, ఆర్ఐ జార్జిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్ఎన్ఓ అరుణకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, సూపర్‌వైజర్ రామచంద్ర, యాదగిరి, రవిందర్‌నాయక్ పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

నూతనకల్ : వేసవి సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారిణి ఆశ్రితరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎం, ఆశకార్యకర్తలతో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగహన కల్పించారు. సీహెచ్‌వో చరణ్‌నాయక్, వైద్యసిబ్బంది ఉన్నారు.

మద్దిరాల : రాబోయే ఎండల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, మండల వైద్యాధికారిణి అమూల్య అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, రాజకీయ నాయకులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు.

జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసనల వెల్లువ

● మాజీ ఎమ్మెల్యే కంచర్ల ఆధ్వర్యంలో నల్లగొండలో దిష్టిబొమ్మ దహనం

నల్లగొండలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ, మార్చి 13: అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని బడ్జెట్ సమావేశాల వరకు స్పీకర్ ప్రసాద్ సస్పెండ్ చేయడంపై నల్లగొండ బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో గురువారం రాత్రి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపారు. నల్లటి వస్త్రాన్ని పట్టుకొని 'వద్దురా నాయన కాంగ్రెస్ పాలన... దోపిడి రాజ్యం దొంగల రాజ్యం' అంటూ నినదించారు. వెంటనే జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే సస్పెన్షన్ విధించడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకొన్నారు. కానీ కంచర్లతో పాటు బీఆర్ఎస్ నాయకులు పట్టుబట్టి దిష్టిబొమ్మను దహనం చేశారు.

ప్రజా సమస్యలపై నిలదీస్తే సస్పెన్షన్ దుర్మార్గం : కంచర్ల భూపాల్‌రెడ్డి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏడాది కాలంగా నెరవేర్చకపోవటంతో పాటు రాష్ట్రంలో సాగు నీరు లేక రైతుల పంటలు ఎండుతున్న విషయాన్ని అసెంబ్లీలో ప్రశ్నిస్తే మింగుడు పడని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో నిరసన చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చక పోవడాన్ని అడగడం తప్పా అని అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అడుగడుగునా ప్రజలను వంచించింది నిజం కాదా అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట సభల్లో ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు పాలక పక్షం సమాధానం చెప్పాల్సింది పోయి నిరంకుశంగా అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరని మచ్చగా అభివర్ణించారు. 15 నిమిషాలు వాయిదా వేసిన అసెంబ్లీని నాలుగు గంటలకు పొడగించి రేవంత్ సలహాతో స్పీకర్ కులాన్ని జోడించి కుట్రతోనే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని సాధించి పదేండ్లు సీఎంగా చేసిన కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ అసంబద్ధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, ఆయనకు నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని లేదంటే పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.

పోలీసుల అత్యుత్సాహం

క్లాక్ టవర్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు ఓవరాక్షన్ చేయటంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తుంటే అడ్డుకోబోయారు. అయితే భూపాల్‌రెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆగారు. దిష్టిబొమ్మ దహనం చేస్తున్న క్రమంలో మళ్లీ పోలీసులు అడ్డుకున్నారు. అయితే బీఆర్ఎస్ నాయకులు చివరకు సర్కార్ పెద్దల బొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవందర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, నాయకులు దోటి శ్రీనివాస్, ఐతగోని యాదయ్య, సింగం రామ్మోహన్, కొండూరు సత్యనారాయణ, కరీంపాషా, బొజ్జ వెంకన్న, తుమ్మల లింగస్వామి, మారగోని గణేశ్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, బొమ్మరబోయిన నాగార్జున పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హాలియా : అసెంబ్లీ నుంచి సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం హాలియాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వారిని మోసం చేస్తున్నదని, ఈ విషయమై ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతునొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యుడు చాపల సైదులు, నాయకులు రావుల లింగయ్య, బందిలి సైదులు, బొమ్మిశెట్టి ఆంజనేయులు, లక్ష్మణ్, రావులపాటి ఎల్లయ్య, సైదాచారి, జానకిరాములు, మద్దిమడుగు మార్కు, అంజత్‌ఖాన్, శ్రీను, శంకర్, రాజు పాల్గొన్నారు.

హాలియాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హోలీ సంబురాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, మార్చి 13 : జిల్లాలో శుక్రవారం జరుపుకొనే హోలీ సంబురాల్లో ఇతరులకు ఇబ్బందులు కల్పించకుండా ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం ఒక ప్రకనటలో సూచించారు. ప్రజలందరూ కలిసి మెలిసి సంతోషంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రవ్ టెస్టులు నిర్వహిస్తామని తెలిపారు. పట్టణంలో షీటీమ్ బృందాలతో నిఘా ఏర్పాటు చేశామని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దని, ఎవరైన గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నాంపల్లి సీఐగా రాజు బాధ్యతల స్వీకరణ

మర్రిగూడ, మార్చి 13 : నాంపల్లి సీఐగా డి.రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన సీఐ నవీన్‌కుమార్ హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌కు బదిలీ కాగా ఆయన నల్లగొండ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న రాజు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి సీఐ రాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

19,20 తేదీల్లో ఎన్జీ కళాశాలలో వికసిత్ భారత్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి

రామగిరి, మార్చి 13: నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల 19, 20న నిర్వహించే వికసిత్ భారత్ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం ఎంజీయూలో రిజిస్ట్రార్ అల్వాల రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నల్లగొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్ జిల్లాల నుంచి 150 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 16 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ సముద్రాల, అధ్యాపకులు పాల్గొన్నారు.

శాసనసభ నుంచి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ సరికాదు

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

శాలిగౌరారం, మార్చి 13 : శాసనసభ నుంచి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యేను అర్ధాంతరంగా సభ నుంచి బహిష్కరించడం సరికాదన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుజిలాల్ శేఖర్‌బాబు, దుబ్బ వెంకన్న, రమేశ్, దాసరి వెంకన్న, నథానియోల్, మహేశ్వరం వెంకన్న, రాపాక రాజు, నిమ్మల సురేశ్ గౌడ్, జానయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా : బీఆర్ఎస్వీ

మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకుడు ఎండీ. షోయబ్

మిర్యాలగూడ టౌన్, మార్చి 13: ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్న జగదీశ్‌రెడ్డిపై ప్రభుత్వం కక్ష గట్టి అసెంబ్లీలో మాట్లాడకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. వెంటనే ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సచిన్, జానకిరాంరెడ్డి, రాంబాబునాయక్, శ్రీకాంత్, అంజియాదవ్, శ్రీధర్, అజయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపాలిటీ ఎదుట ధర్నా

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చిట్యాల, మార్చి 13 : చిట్యాల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనులను అమలు చేయాలని, చిట్యాల పట్టణంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి పేదలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బలి సుధాకర్‌రెడ్డి, నాయకులు అరూరి శ్రీనివాస్, ఐతరాజు యాదయ్య, లడే రాములు, గుడిసె లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బీసీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

మిర్యాలగూడటౌన్, మార్చి13: మిర్యాలగూడ పరిధిలోని అవంతిపురంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 6,7,8, 9 తరగతుల్లో వచ్చే విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో నిర్వహిస్తున్న దామరచర్ల బీసీ బాలికల గురుకుల పాఠశాలల్లో 6,7,,8,9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినులు ఈ నెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల సూచించారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు

నల్లగొండలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకొండలో మొక్కలు నాటుతున్న నాయకులు

నల్లగొండ, మార్చి 13: తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వీటీ కాలనీ హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన సతీమణి కంచర్ల రమాదేవి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. క్లాక్ టవర్ సెంటర్‌లో బోనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు కేక్ కట్ చేశారు. స్థానిక మహిళా కళాశాలలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో బీఆర్ఎస్ నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో నాయకులు సింగం రామ్మోహన్, కొండూరు సత్యనారాయణ, బొజ్జ వెంకన్న, సింగం లక్ష్మి, మామిడి పద్మ, యాట జయప్రదారెడ్డి, కొండ్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ, రాధిక, విజయ, ఝాన్సీ పాల్గొన్నారు.

మాల్ : చింతపల్లి మండలంలోని గొడకొండ్లలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పులిరాజు, నర్సింహ, జగన్, అజీమ్, ఓంకార్, నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి, కట్టంగూర్ పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు య